సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 29 మార్చి 2024 | పేజీలు 11


రాజీనామా పత్రాలను చూపుతున్న కార్పొరేటర్లు

## నాన్నపై ఆరోపణలు మా వాళ్ళవి కావు

**మేయర్ పదవి మేము ఆశించలేదు**
**ఒట్టేసి మాట ఇచ్చింది ఎమ్మెల్యే భూమననే**
**నాన్నపై నిరాధరణ ఆరోపణలతో చేయడంతో**
**పార్టీకి రాజీనామా చేస్తున్నాం**
**మా తండ్రిని దూషించిన వారు క్షమాపణ చెప్పాలి**
**కార్పొరేటర్లు అన్నా సంధ్యా , అనిత**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** ...మా తండ్రి అన్నా రామచంద్రయ్యపై అనుచిత వాక్యాలు, అగౌరవపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తులు మా వాళ్లే కానీ, మాట్లాడించింది ఎవరో అందరికీ తెలుసని 49,48 డివిజన్ల కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, అన్నా అనిత యాదవ్ తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారి ఇరువురు అన్నా రామచంద్రయ్యపై చేసిన నిరాధార ఆరోపణలు చేయడంతో మనస్తపం చెంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఐదే ళ్లలో తాము నిత్యం ప్రజల్లో ఉన్నామని, ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ ఏనాడు మేయర్ పదవి ఆశించలేదని, ఎవరిని మేయర్ పదవి కావాలని అడగలేదని, ఎన్నికల సమయంలో పార్టీలోకి రావాలని పిలిస్తే ఆ సమయంలో నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాపరెడ్డి, దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి సమక్షంలో తమ ఇంటికి వచ్చి మీకు మేయర్ పదవి ఇస్తానని ఒట్టేసి ఎమ్మెల్యే భూమన మాటిచ్చారన్నారు. ఇదేమి తెలియని వైసీపీ పార్టీలో కొందరు నోటికొచ్చినట్లు విమర్శించడం మంచి పద్ధతి కాదని, మా నాన్న అన్నా రామచంద్రయ్యను ఇష్టం వచ్చినట్టు మాట్లా డడంతోనే పార్టీకి రాజీనామా చేసామన్నారు. మిగతా 2లో

## వచ్చేది మా ప్రభుత్వమే

**చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**


5లో..
మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి గురుజాల

# టీడీపీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయి


పార్టీలోకి చేరిన వారితో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి

**మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి**

**గంగవరం మేజర్ న్యూస్**
టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.గురువారంమండలంలోని డ్రైవర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలన్న, ప్రజలు సుభిక్షంగా జీవించాలన్న తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.గంగవరం మండలంలోని డ్రైవర్స్ కాలనీలో వైకాపా నుంచి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో గురువారం చేరాయి. గంగవరం పంచాయతీ వైకాపా లో క్రియాశీలకంగా పనిచేసిన స్వాతి మరియు కిరణ్ ల ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టీడీపీలో చేరగా వారికి మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వాతి,కిరణ్ లు మాట్లాడుతూ వైసిపి పార్టీ ఆవిర్భావ రోజు నుండి ఇప్పటివరకు తమ శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేయడం జరిగిందని అయినా పార్టీలో సరైన గుర్తింపు తమకు రాలేదన్నారు.

### ఈవిఎం స్ట్రాంగ్‌రూములను
## మూడు నెలలకు ఒక్కసారి పరిశీలిస్తాం


గోడౌన్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్**

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఈవిఎం గోడౌన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పరిశీలించారు.గురువారం కలెక్టరేట్ ఆవరణము లోని ఈవిఎం గోడౌన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, డిఆర్ఓ బి.పుల్లయ్య లతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ లను స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలించడం 2లో..

# జిల్లాలో హింసకు తావులేదు

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ...ఎన్నికల నియమావళి మేరకు పోలీసులు విధులు నిర్వహించాలి**
**ఎన్నికలు ముగిసే వరకు నేరస్థులపై నిఘాతో నేరాలను అరికట్టాలి**
**అధికారులు, సిబ్బంది నైతిక విలువలు పాటిస్తూ నిజాయితీగా విధులు చేపట్టాలి**
**నేర సమీక్ష సమావేశంలో అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం**


మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్**
జిల్లాలో ఎక్కడ హింసకు చావులేకుండా ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అధికారులకు సూచించారు. ఎన్నికల సన్నద్ధత, నేర నియంత్రణ పై జిల్లా ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, సావేరి అతిథి గృహం సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, దిశా నిర్ధేశం చేశారు. మిగతా 2లో

# ఎన్ని పార్టీలు జతకట్టిన... జగనన్ననే మళ్లీ సీఎం ...

**ఎమ్మెల్యేగా కృపాలక్ష్మిని, ఎంపిగా రెడ్డప్ప ను గెలిపించుకుందాం... రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి విథున్ రెడ్డి**


మాట్లాడుతున్న మిథున్ రెడ్డి

**పెనుమూరు, మేజర్‌న్యూస్**
రాష్ట్రంలోని ఎన్ని పార్టీలు జతకట్టిన... రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని రెండు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని రాజంపేట ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర రెడ్డితో కలసి పెనుమూరు మండలం పులికల్లు, పెనుమూరు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పార్టీలో గ్రూపులు సహజమన్నారు. మిగతా 2లో

## రాజకీయ లబ్ధి కోసమే దాడుల నాటకాలు!!


5లో..



# తెలుగుదేశం పార్టీ చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి

## నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ నూతనంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకి తీసుకెళ్లాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ అన్నారు. కార్వేటినగరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నా యకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి సైనికులుగా పనిచేయాలన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మీ ఇంటికి మీ తామస్, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, విజయ వంతం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి, నిరుద్యోగ సమస్య తీరు తాయని, ప్రతి మహిళకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతులకు నగదు పంపిణీ, బీసీలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు నాయుడుకి బీసీలందరూ రుణపడి ఉన్నారు. అనంతరం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, డిఎల్డిఏ మాజీ చైర్మన్ తిరుమలనాద్, బీసీ నాయకులు రవి యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, పట్టణ అధ్యక్షులు జగన్నాథం, నేత ఈశ్వర్, బీగాల రమేష్, దామోదరం, వేలాయుధం, నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ని పార్టీలు జతకట్టిన... జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం...

ఆ గ్రూపులు పక్కన పెట్టి పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ ఎన్ని పార్టీలు జతకట్టిన తిరిగి జగన్ మోహన్ రెడ్డి సీఎం అవుతారని చెప్పారు. 160 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలు గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి మాట్లాడుతూ తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలన్నారు. విస్తృత ప్రచారం చేపట్టి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలన్నారు. అలాగే ఎంపీ రెడ్డప్పను కూడా భారీ మెజార్టీతో గెలిపిం చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, వైస్ ఎంపీపీలు కోదండన్, జ్యోతి, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, పెనుమూరు ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిని, కత్తిరెడ్డి పల్లె ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యంరెడ్డి, రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్, రామకృష్ణాపురం నాగిరెడ్డి నరసింహారెడ్డి, తూర్పు పల్లె సర్పంచ్ కోదండరామిరెడ్డి, మాజీ సర్పంచ్ పులిచర్ల ఈశ్వర్ రెడ్డి, తాటిమాగులపల్లె ఎంపీటీసీ సభ్యులు శివలింగం, గంగుపల్లె మాజీ సర్పంచ్ సిహెచ్ రామకృష్ణారెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంధం ముని, పులికల్లు బాలాజీ రెడ్డి, పెనుమూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు జ్యోతినాథ్, మిట్టూరు దేవరాజుల రెడ్డి, గుడ్యానం పల్లె గిరిధర్ రెడ్డి, తేనెపల్లె మురళి, పై పల్లె సురేష్ రెడ్డి, కలవగుంట అనిల్ కుమార్ రెడ్డి, రామాపురం రాజారెడ్డి, నక్క సుబ్రమణ్యం రెడ్డి, తాతిరెడ్డి చెంగారెడ్డి, చిప్పారపల్లె పాపయ్య, ఎర్ర పాండు, జగన్నాథరెడ్డి, చింతపెంట సురేష్ రెడ్డి, త్యాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం స్ట్రాంగ్‌రూమును మూడు నెలలకు ఒక్కసారి పరిశీలిస్తాం

జరుగుతుందని, ఈ స్ట్రాంగ్ రూమ్ ను ఇలాగే కొనసాగిస్తామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మే 13వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పది రోజులు ముందుగా ఈవీఎంలను పోలీస్ బందోబస్తు మధ్య నియోజకవర్గ స్థాయిలో స్ట్రాంగ్ రూములకు తరలించి మే 9 వ తేదీన ఈవీఎంలను మరో మారు పరిశీలించడం జరుగు తుందన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా ఎన్నికల సన్నద్ధతకు ముందస్తుగా సమాయత్తం కావడం జరుగు తుందన్నారు. కలెక్టర్ వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులైన బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ అట్లూరి శ్రీనివాస్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధి వి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి భాస్కర్, టిడిపి సురేంద్ర కుమార్ వైఎస్ఆర్సిపి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# వర్గ విభేదాలు వద్దు.... కలిసికట్టుగా పనిచేయదండి

**- ఎంపీ మిథున్ రెడ్డి... మండల స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు**
**- నియోజకవర్గం ఎమ్మెల్యే కృపా లక్ష్మిని, ఎంపీ రెడ్డప్పను గెలిపించుకుందాం...**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:**మండలంలో వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్క కార్యకర్త , నాయకులు కలిసికట్టుగా ఎన్నికల్లో పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేయాలని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. గురువారం పెనుమూరు మండలంలోని పులికల్లు పంచాయతీలో ఎన్నారై ప్రభుత్వ సలహాదారుల జ్ఞానేందర్ రెడ్డి నివాసానికి వచ్చిన మిథున్ రెడ్డి కార్యకర్తలు నాయకులతో సమావేశమై తిరుగు ప్రయాణంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాసంలో కార్యకర్తలతో నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో గ్రూపు తగాదాలు సజావు అని, వాటిని అన్నిటిని అడ్డుపెట్టుకొని కార్యక్రమాలకు దూరంగా ఉండడం మంచిది కాదన్నారు. ఈ ప్యాషన్ తృప్తిగా ఉన్న నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి కలిసి వారికి భరోసా ఇచ్చారు. మనమంతా వైయస్ఆర్ కుటుంబాన్ని వీడకూడదంటూ కలిసికట్టుగా పనిచేస్తేనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తిరిగి సీఎం చేయాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మిని ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఎంపిక చేసిందని, విధంగా ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను ఎంపిక చేయడం జరిగింది అన్నారు, వీరిరువురిని రాబోవు ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు యశోదరెడ్డి, యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ జయచంద్రారెడ్డి, కిరణ్ కుమార్, యతీశ్వర్ నాయుడు, మహేష్, ఉమాపతి, దాము, మనోహర్ తెర పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయి

వైకాపా పాలనలో అరాచకాలు,దాడులతో పాలన సాగిస్తున్నారని అది నచ్చక పార్టీని వీడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నమ్మి నేడు టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో అమరన్నను భారీ మెజార్టీతో గెలిపించి పలమనేరు నియోజకవర్గం లో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని వారు కోరారు. పార్టీలో చేరిన వారిలో కిరణ్, స్వాతి లతో పాటు యశ్వంత్, రమేష్, భారతి, పలని,ఆనంద్, ప్రియా, సుబ్రహ్మణ్యం, నాగరాజు, నయాజ్, హయత్ , హుస్సేన్, బాలు,రాజు,,షౌకత్, బాలాజీ ,సంతోష్, ఫైరోజ్ మరియు నడింపల్లికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బాబు, మనార్ నాయనపల్లెకు చెందిన యుగంధర్, చిన్నూరుకు చెందిన రామచంద్ర తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు సోమశేఖర్ గౌడు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు,శివారెడ్డి, రాజా రెడ్డి, శివాజీ,మురళి, గిరిధర్ గోపాల్, గిరి, తది తరులు పాల్గొన్నారు.

# నాన్నపై ఆరోపణలు మా వాళ్ళవి కావు

మా నాన్నను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేసి విమర్శలు చేయడం ఇకనైనా వైసీపీ నాయకులు మానుకోవాలన్నారు. అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ తనపై పిడి యాక్ట్ పెడితే అన్న రామకృష్ణ చంద్రబాబు వద్దకు వెళ్లి మాట్లాడడంతో పీడీ యాక్ట్ ఎత్తివేసారని, ఎమ్మెల్యే భూమన ఇందులో చే సిందేమీ లేదన్నారు. మీ బిడ్డకు మేయర్ పదవి ఇస్తానని ఎ మ్మెల్యే భూమన మా ఇంటికి వచ్చి హామీ ఇచ్చారన్నారు. ఆ వాగ్దానం చేసిన సమయంలో పట్టణ అధ్యక్షులు పాలగిరి ప్రతాపరెడ్డి, సిద్ధారెడ్డి కూడా ఉన్నారన్నారు. వారు మీడియా ముఖంగా వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప దవుల కోసం పాకులాడే అంతా దిగజారిపోయే వాళ్ళం కా దని, పదవుల కోసం పాకులాట ఎవరు ఆడుతున్నారో ప్రజ లందరూ గమనిస్తున్నారన్నారు. తాను ఉమ్మడి చిత్తూరు జి ల్లా కార్వేటినగరం నుండి ఆరేళ్ల వయసులో తిరుపతికి వచ్చానని, అప్పటినుండి తిరుపతిలోనే బతుకుతున్నానన్నారు. ఎక్కడో కడప జిల్లా నుండి ఇక్కడికి వచ్చి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తోంది ఎవరో అందరికీ తెలుసు అన్నారు. పార్టీ బీఫారంతో కార్పొరేటర్ గా మా కూతుర్లు ఎన్నికయ్యారని ఆరోపణలు చేస్తే కార్పొరేటర్ల పదవులకు కూడా రాజీనామా చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా ఇలాంటి బురదజల్లే నిరాహార ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే వాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మొదటిపేజీతరువాయి....

# జిల్లాలో హింసకు తావులేదు



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా హింసకు తావు లేకుండా ముందస్తుగా ట్రబుల్ మాంగర్లు, పాత నేరస్తులు, అనుమానితులను పై నిఘా పెట్టి ఎన్నికల ప్రశాంతం గా జరిగేటట్లు విధులు చేపట్టాలన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పై, సిఐలు, డీఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రౌడీ షీటర్లకు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టీ అదే సమ యంలో అంతరాష్ట్ర నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. అక్రమ మ ద్యం, డబ్బు, ఇతరత్రా వస్తువులను సీజ్ చేసేటప్పుడు ఎన్నికల ప్రవ ర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధులలో పోలీసుల అలసత్వం ఎక్కడ ఉండరాదన్నారు. ఎస్ఐలు, సిఐలు ప్రతి సమస్యాత్మక కేంద్రాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా ఆ యా గ్రామాలకు వెళ్లి వారితో సమావేశమై సజావుగా జరిగేటట్టు చూడాలన్నారు. గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతూ సమాచార వ్యవ స్థను మెరుగు పరుచుకుని ప్రశాంత గా ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికలకు సంబంధించి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులు అన్నిటిని స్వీకరించి వాటిపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలన్నారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరు తెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, కేసులను చేదించడానికి వాటి పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మెళకువలను అధికారులకు తెలుపుతూ దిశా నిర్దేశాలు చేశారు. జిల్లాలో ఆసంగీక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అక్రమ మధ్యం, గంజాయి, నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో బృందాలతో మెరుపు దాడులు చేసి సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టుల వద్ద సిఐలు, డీఎస్పీలు ఆకస్మికంగా వాహనాలు తనిఖీలు చేపట్టి ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి నిఘా, సమాచార వ్యవస్థను పటిష్ట పరిచి, వాహనాల తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ దేవరాజ్ మనీష్ పాటిల్, అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, శాంతిభద్రతలు కులశేఖర్, సెబ్ రాజేంద్ర, నేర విభాగం విమల కుమారి, తిరుమల శివరామిరెడ్డి, ఎస్బి డిఎస్పి భాస్కర్ రెడ్డి, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని గెలిపించండి

## శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:శ్రీకాళహస్తి పట్టణం క్లస్టర్ నెంబర్- 03 పరిధిలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినట్లయితే మీకు మీ పిల్లలకు భవిష్యత్తు బాగుంటుందని పెరగన నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు ఇంటి పన్నులు తగ్గిస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి యూనిట్ ఇన్చార్జులు నెమళ్ళపూడి వినయ్ కుమార్, పాకనాటి రామకృష్ణ, అద్దంకి హేమంత్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మునికృష్ణ, బూత్ ఇన్చార్జులు గురవయ్య, సురేష్, సంషత్, ఖాన్, శీను, రవి కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది.



# రాజకీయ లబ్ది కోసమే దాడుల నాటకాలు!!

**కుల, మత, వర్గాల మధ్య వైషమ్యాలు !!...ఎమ్మెల్యే చెవిరెడ్డి ట్రాప్ లో పడకండి!!...కుంట్రపాకాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా!!...బిబి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజం**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ ...** రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దాడుల నాటకాలు ఆడుతున్నారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం పంచాయితీలో పర్యటిం చారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం కుంట్రపాకంకు చెందిన వైసీపీ నేతను టీడీపీలో చేరాలంటూ దాడి చేసనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ఇద్దరు టీడీపీ నేతలపై కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. నిజంగా మేము దాడి చేసినట్లు సత్యప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. 2019 ఎన్నికల ముందు టిక్కెట్ ప్రకటిం చినప్పటి నుంచి ఒక్క దాడి చేసినట్లు నిరూపిం చ గలవా అని ప్రశ్నించారు. ఎర్రచందనం, మట్టి, మఠం భూములు మాయం, ఇసుక మాఫియా, బడా కాంట్రాక్టర్లు దగ్గర వసూళ్లు ఆధారాలతో పాటు నా దగ్గర ఉన్నాయన్నారు. పచ్చని పల్లెలో కుల, మత, వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం చేతకాని తనమన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ వైషమ్యాలు సృష్టించి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులు పెట్టిస్తున్న అపరిచితుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎవ్వరు నమ్మొద్దని సూచించారు. నిజంగా దాడి చేసి ఉంటే ఈ రోజు కుంట్రపాకంలో ఇంత మంది నాయకులు ఈ కార్యక్రమానికి ఎలా హాజరవుతారని అన్నారు.

కుంట్రపాకాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా!!... కుంట్రపాకం పంచాయితీలో సమస్యలు తిష్ట వేశా యని ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉంటుందని అన్నారు. టీడీపీ సానుభూతి పరుల రేషన్ కార్డులు, పించన్లు తొలగించారని, ఇంటి పట్టాల పంపిణీలో నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. పల్లెలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని దుయ్యబట్టారు. తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కుంట్రపాకం పంచాయితీని ఆదర్శవంతంగా తీర్చిది ద్దుతానని వెల్లడించారు. మే 13 జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు

## మార్పు కోసం యువత ఎదురుచూపులు

**టీడీపీతోనే ముడిపడిన యువకుల భవిష్యత్తు**

**బి టీడీపీ యువనేత పులివర్తి వినీల్**



**చంద్రగిరి, మేజర్ న్యూస్...** రాష్ట్రంలో మార్పు రావాలంటే ఈ ప్రభుత్వం పోవాలి. ఎంతో మంది రైతులు, మహిళలు, యువత తెలుగుదేశం పార్టీ కోసం ఎదురుచూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేసుకుందామని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, రెడ్డివారిపల్లి, బుచ్చినా యుడుపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ,జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని, నియోజకవర్గంలో నా తండ్రి పులివర్తి నానిని ఎమ్మెల్యే చేసి రాష్ట్రంలో సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దు కున్నామని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గళం సభకు

### కోటా వినూత చంద్రబాబుకు ఆహ్వానం

**నరసింహ యాదవ్, బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, గోపాలవనంలో గల జనసేన ఇంచార్జి ఇంటికి వెళ్లిన శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్ సమావేశం అయ్యారు. ఈ నెల 30 వతేది శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో జరుగు ప్రజాగళం సభకు ప్రజలు మూడు పార్టీల కార్యకర్తలు భారీగా హాజరై సభను విజయవంతం చేయగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పట్టణ ప్రజలు త్రాగునీటిని వృధా చేయకండి

**మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి**



**నాయుడుపేట మేజర్ న్యూస్...** నాయుడుపేట పట్టణ ప్రజలు వేసవి కాలము మొదలవుతున్న నందున భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం కమిషనర్ జనార్దన్ రెడ్డి విలేక రులతో మాట్లాడుతూ నాయుడుపేట పురపాక సంఘం పరిధిలో సుమారు 52 త్రాగునీరు బోర్వెల్స్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వర్షా బావ పరిస్థితి వలన రాబోవు 3నెలల్లో భూగర్భ జలాలు అడుగంట్టే పరిస్థితులు ఉన్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయానికి తెలియజేశారు. అందు కోసం పట్టణ ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలని కోరారు. పట్టణంలోని ఉన్నటువంటి వీధి కుళాయిలు ద్వారా నీరు వృధా కాకుండా ట్యాప్పు అమర్చుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వీధి కులాల వద్ద అనవసరంగా నీరును వినియోగించుకొని వెంటనే కులాయిని ఆపుకోవాలని తెలిపారు. పట్టణంలో ఇంటి కుళాయిల యజమానులు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోవు (ఏప్రిల్-మే-జూన్)3 నెలల్లో మీ ఇంటి ముందు రోడ్డును కడగటం వాహనాలను కడగటం చేయకూడదని,వాటర్ ట్యాంకుకు మోటర్ వేసినప్పుడు నిండిన వెంటనే ఆఫ్ చేయాలని తెలిపారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద చలివేంద్రను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట పురపాలక సంఘము వారి సూచనలతో దృష్టిలో ఉంచుకొని రాబోవు భవిష్యత్తు తరాల వారికి త్రాగునీరు అందించాలని "సేవ్ వాటర్-సేవ్ ఫీచర్". అనే నినాదాన్ని అందించాలని కోరడమైనదని కావున పట్టణ ప్రజలు పురపాలక సంఘం వారికి సూచనలు తప్పక పాటించాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఏర్పడినప్పుడు 1 అసిస్టెంట్ ఇంజనీరు ఫోన్ నెంబర్ 850084555 4,,వాటర్ సప్లై ఇన్చార్జ్ 9849742056 ఫోన్ నెంబర్లకు తెలియజేస్తే అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు..

## తైక్వాండో ఉచిత శిక్షణా శిబిరం

**మంగళం, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పూర్తయిన విద్యార్థులకు తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్ లోని తైక్వాండో ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో తైక్వాండో ఉచిత శిక్షణ శిబిరం అందిస్తామని డైరెక్టర్ పి.గీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న అంటే రేపటి నుంచి నుంచి ఏప్రిల్ నెలాఖరి వరకు ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒలంపిక్స్ గుర్తింపు పొందిన తైక్వాండో క్రీడల్లో రాణించడం ద్వారా ఆరోగ్యానికి చక్కటి వ్యాయామం తోపాటు ఆత్మరక్షణ విద్య లభిస్తుందని తెలిపారు. సెలవుల నేపథ్యంలో బాలబాలికల విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు అడ్వైజర్ మాస్టర్ డాక్టర్ కె. గోపి నాయుడు, కోచ్ భవిష్యను సంప్రదించాలన్నారు. 9573144231, 81217 71968, 70135 91635.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్..** గూడూరు పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, నిరంజన్ రెడ్డి శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కుమార్ నాయడు, పిలిళ్ల శ్రీను, పెంచయ్య, శ్రీనివాసులు, నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కలిసి పనిచేద్దాం... అభ్యర్థి విజయశ్రీ ని గెలిపించుకుందాం!!

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:-** సూళ్లూరుపేట నియోజకవర్గం నాడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట, నేడు కొందరు పార్టీ స్వార్ధపరులే పార్టీ వెన్నుపోటు దారులుగా తయారయ్యారని సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన గురువారం పోటీ అభ్యర్థి నెలవల విజయశ్రీతో కలసి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలంటే ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ గెలుపు కోసం, అభ్యర్థిని విజయశ్రీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 ఏళ్లయినా నేటి వరకు నియోజకవర్గంలోనే పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడంబాధాకరమన్నారు. సులూరుపేట నియోజకవర్గంలోనే ఎన్నో ఏళ్లుగా ఆ పార్టీలోనే ఉంటూ నాయకులుగా కొనసాగుతున్న వారు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయావు అని ప్రశ్నించారు. కొందరు తనలాభ, స్వార్ధ రాజకీయాల కోసం పార్టీ ఫిరాయింపులు చేస్తూ వెన్నుపోటు దారులు ఆత్మ విమర్శ చేసుకోవాలని గుర్తు చేశారు. నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించి మన సత్తా చాటాలని నాయకులను కోరారు. నాయకులందరూ అర మరకలు లేకుండా, చెప్పుడు ప్రలోభాలకు అవకాశం లేకుండా కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలపట్టు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బద్ది శ్రీనివాసులు, కాళయ్య, వెంకటాచలం, చంద్రయ్య, శీనయ్య, తోపాటు పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీహరి రెడ్డి, మాజీ ఎంపీపీ ఇట్టిగుంట రత్నయ్య, పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంచి విజయ్, మహిళా కార్యదర్శి గుత్తిగుంట ప్రమీల, పెళ్లకూరు మండల అధ్యక్షులు



సంచి కిష్టయ్య,జాన్ రమేష్, రాజేంద్రప్రసాద్, బందిలి కిష్టయ్య, ఏకొల్లు మాజీ ఎంపీటీసీ బందిలి ఉదయ్ కుమార్, యాగానికృష్ణమూర్తి,రవినాయుడు,రాధాకృష్ణ నాయుడు, కిషోర్ నాయుడు, శోభన్ నాయుడు, వంక సుధాకర్, బట్ట రమణయ్య, గోపాల్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరణి ప్రచారానికి విశేష స్పందన

**జీవకోన ప్రజాసమస్యలను పరిశీలించడంలో ఎమ్మెల్యే విఫలం**

**దోచుకున్న భూమాను ఎన్నికల్లో శిక్షించేందుకు ప్రజలు సిద్ధం**

**గాజు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరణి పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా రెండవ రోజు జీవకోన ప్రాంతంలో జనసేన ఇంటింటికి ప్రచారాన్ని జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆంణి శ్రీనివాసులు నిర్వహించారు. గురువారం జీవకోన 45, 46 డివిజన్ పరిధిలోని విశ్వం స్కూల్, క్రాంతి నగర్, జీవలింగేశ్వర్ స్వామి ఏరియా, శివ జ్యోతి నగర్, సత్యనారయణ పురం సర్కిల్ లలో ఇంటింటి ప్రచారం ఆరణి శ్రీనివాసులు చేశారు. గాజు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను ఆరణి శ్రీనివాసులు అభ్యర్థించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఓటర్లతో పూర్తిస్థాయిలో మమేకమయ్యారు. ఈ సందర్భంగా దోశలు వేసే ఓ పెద్దమ్మ నుంచి పిండి తీసుకుని స్వయంగా దోశ వేశారు. అలాగే శివజ్యోతి నగర్ లో బట్టలను ఇస్త్రీ చేసి ప్రచారం నిర్వహించారు. పారిశుధ్య కార్మికుల తో ముచ్చటించి తనని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జీవకోనలో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, రానున్న టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. జీవకోన ప్రాంతంలో వలస ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వీరి కష్టాలను సమస్యలను పరిశీలించడంలో ఎమ్మెల్యే భూమన ఎమ్మెల్యే భూమన పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎమ్మెల్యే ఆయన అనుచరుల భూ కబ్జాలకు పేద, మధ్యతరగతి ప్రజలు నష్టపోయారు.ప్రజల సొత్తును దోచుకున్న ఎమ్మెల్యే ప్రజలు వచ్చే ఎన్నికల్లో శిక్షించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి తనను గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు ఆరణి శ్రీనివాసులు చెప్పారు. టిడిపి నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం ఇంట్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేయడం దారుణంమన్నారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి లు ఈ దాడులు చేయించారు. జనసేన...టిడిపి...బీజేపీ నేతలు ఇటువంటి దాడులకు భయపడరు.పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలివైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో అంటకాగితే పోలీసులు ఇబ్బంది పడతారు.తిరుపతిలో కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారుఎవరు ఎన్ని చేసినా తన గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## తిరుమల నగర్ లో సమస్యలు తిష్ట...

**చీకటి పడితే గంజాయి బ్యాచులు హల్చల్...**

**క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు అధ్యయనం చేశాం...**

**ప్రతి సమస్యకు పులివర్తి నాని పరిష్కారం చూపుతారు...**

**బి టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి మేజర్ న్యూస్...** తిరుపతి రూరల్ మండలం, తిరుమల నగర్ పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఆమె తిరుమల నగర్ పంచాయితీ మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు సమస్యలను ఏకరువు పెట్టారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ తుడా క్వార్టర్స్ లో అసలు చెత్తకుండీలు లేవన్నారు. గతంలో నిర్మించిన కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. చీకటి పడితే గంజాయి బ్యాచులు హడావుడి ఎక్కువైందని వాపోయారు. మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో గంజాయి, మద్యం సేవిస్తూ దారిలో వెళ్లే వ్యక్తులపైన దాడి చేస్తున్నారన్నారు. తుడా ఆధ్వర్యంలో వేసిన వెంచర్ కాలనీలకు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పంచాయితీ కార్యాలయంలో సమావేశం ఏ ర్పాటు చేసి, సమావేశానికి రాకుంటే రూ. 500 జరిమానా వేస్తామని సంఘమిత్రల సమావేశానికి అందరిని తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గుడి, బడి, హాస్పిటల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఏమైందని ప్రశ్నించారు. కాలనీలో సమయానికి చెత్తబండ్లు రాకపోతే చెత్త ఎక్కడ వేయాలని మండిపడ్డారు. పీజీ హాస్టల్ దగ్గర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఆకతాయిల వికృత చేష్టలు, అసాంఘిక కార్యకలాపాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా ఉందన్నారు. మహిళా సర్పంచ్ ఉండి కూడా మహిళల సమ స్యలు పై స్పందించకపోవడం బాధకరమన్నారు. స్థానికులకు తెలియకుండా గ్రామ సభలు నిర్వహిస్తే ఏం లాభమని ప్రశ్నించారు. ప్రభుత్వ ధనంతో యోగా సెంటర్ నిర్మించారు. ఒక్క యోగా టీచర్ లేకుండా యోగా సెంటర్ ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుడా నిధులతో 30 సంవత్సరాల క్రితం లేఔట్ లు వేశారు. మన దౌర్భాగ్యం ఏమంటే ఎమ్మెల్యే ఆయన కుమారుడు తుడా చైర్మన్ గా ఉన్నా అభివృద్ధి చేశారా? అని ప్రశ్నించారు. వీళ్లా మనల్ని పాలించే నాయకులు అంటూ ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయిలో పర్యటించిన నా భర్త పులివర్తి నాని ప్రతి సమస్యను గుర్తించారన్నారు. అన్ని సమస్యలకు ఆయన పరిష్కారం చూపుతారని స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో పులివర్తి నానికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం కోర్టు ప్రాంగణంలో జరి గిన న్యాయవాదుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకొన్నారు. ప్రెసిడెంట్ గా కె సి చంద్రప్ప, సెక్రటరీగా కొత్తపల్లి ఉదయ కుమార్, వైస్ ప్రెసిడెంట్ వి. వెంకటరమణ, జాయింట్ సెక్రటరీ బి. ఆర్ అమర్నాథ్, కోశాధికారిగా ఎస్. మురుగన్, జాయింట్ కోశాధికారిగా ఎమ్. సుధాకర్, లేడీ సెక్రటరీగా శ్రీమతి వి.ఎస్. శైలశ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా ఆర్. అనిల్ కుమార్, లైబ్రేరియన్ గా శ్రీమతి జీ. పుష్ప లత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులు బార్ అసోసి యేషన్ సభ్యుల అభివృద్ధికి, న్యాయవాదుల హౌసింగ్ కాలనీ కి కృషి చేస్తామని తెలిపారు.



## చంద్రగిరిలో టీడీపీకి గుడ్ బై చెప్పిన ముస్లిం సోదరులు..!

**ఎమ్మెల్యే చెవిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక... కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్...** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రగిరి పట్టణంలో తెలుగు దేశం పార్టీకి చెందిన కొంత మంది ముస్లిం సోదరులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. గురువారం రాత్రి తుమ్మల గుంటలోని ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటికి చేరుకున్న వారంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చేసిన మేలును, ఎమ్మెల్యే చెవిరెడ్డి పార్టీలకు అతీతంగా చంద్రగిరి ప్రజలకు అందించిన సాయం గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో జగనన్నను సీఎంగా మరోసారి చూడాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన వారిలో ముస్లిం సోదరులు రెహమాన్, టిప్పు, ఖలీల్, జానీ, సిద్దిక్, రియాజ్, సాహుల్, ఆసిఫ్, సాహిల్, అబ్బాస్, ఇబ్రహీం, సైఫుద్దీన్, అస్లాం, సమీర్ లతో పాటు మరికొందరు వున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి మండల కన్వీనర్ మస్తాన్, ఆర్ ఎస్ మస్తాన్ లతో పాటు మరికొందరు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## దాడులు వెనుక వైసీపీ ఎమ్మెల్యే హస్తం

**ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డ జనసేన...**

**బాలసుబ్రమణ్యం ఇంటిపై దాడులు ఖండించిన అరణి శ్రీనివాసులు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఓటమి భయంతోనే కూటమి నేతల ఇండ్లపై దాడులు చేస్తున్నారని, ఇందులో ఎమ్మెల్యే భూమన వారి తనయుడు అభినయ్ హస్తం ఉందని జనసేన టిడిపి బీజేపీ ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. కోడూరు బాలసుబ్రమణ్యం ఇంటిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులను ఖండిస్తూ గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తో కలసి దాడులు ఖండిస్తూ ప్రభుత్వం తీరుపై వారు మండిపడ్డారు. బాలసుబ్రమణ్యం ఇంటిపై దాడులు వెనుక ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి , అభినయ్ రెడ్డిల హస్తం ఉందని ఆరోపించారు. ఓటమి భయంతోనే ఈ విధంగా దాడులు చేస్తున్నారని, దాడులతో బెదిరిస్తే బెదిరే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఇదేవిధంగా గతంలో కూడా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కాన్వాయ్ నువ్వు ఆపి తనిఖీలు చేశారని గుర్తు చేశారు. టిడిపి నేతల కాన్వాయ్ లో ఎల్లపై దాడులు చేస్తే ఒక్క రూపాయి అయినా దొరికిందాన్ని ప్రశ్నించారు. ఇది మా నిదర్శనానికి నురూపణ అని స్పష్టం చేశారు.రేణిగుంట గోడౌన్ లలో దొరికిన వైఎస్సార్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సామగ్రిని సీజ్ చేయడంలో అధికారుల తీరు దారుణం అన్నారు. పోలీసులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. విధులు మరిచి ప్రవర్తించిన అధికారులు ఇప్పటికే కొంతమంది సస్పెండ్ అయ్యారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కొంత మంది పోలీసుల తీరు మారలేదని వ్యాఖ్యానించారు.ఎమ్మెల్యే భూమన కు తొత్తులు గా వ్యవహరించే అధికార్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. వైసిపి అరాచకాలు దోపిడీలు ప్రజలు గమనిస్తున్నారని, తిరుపతి కాదు రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి సాగనంపడం వనిగా కంకణం కట్టుకున్నారన్నారు. రాబోయే తెలుగుదేశం జనసేన, బిజెపి కూటమినేని ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జనసేన నాయకురాలు వనజ పాల్గొన్నారు.

## సీనియర్ నేత వి పి కుమార్ రెడ్డి తో దువ్వూరు బాల చంద్ర రెడ్డి సమావేశం



నాయుడుపేట,(మేజర్ న్యూస్):దొరవారిసత్రం మండంల కు చెందిన వైసిపి నేత, చెంగళమ్మ దేవస్థానము చైర్మన్ దువ్వూరు బాల చంద్ర రెడ్డి నాయుడుపేట లోని నెల్లూరు జిల్లా శీనయ్య సేన మాజీ అధ్యక్షుడు, వైసిపి సీనియర్ నేత వి పి కుమార్ రెడ్డిని గురువారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రాబోవు ఎన్నికలలో పార్టీ అఖండ విజయానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని, తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజీవయ్య ను గెలిపించుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. గత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికలలో అత్యధిక మెజార్టీని సాధించి రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిన సూళ్లూరుపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీ సాధించడానికి చేయవలసిన కృషిని గురించి వీ.పి. కుమార్ రెడ్డి నుంచి సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు బైన. మల్లిఖార్జున రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి (బాబీ), పాలూరు . దశరథ రామిరెడ్డి, పేట చంద్ర రెడ్డి, రాఘురామి రెడ్డి, తదితరులు ఉన్నారు.



# టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలో నివాసముంటూ నిరంతరం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయానికి పట్టణ ప్రజలు సహకరించాలని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు పట్టణం మూడు, నాలుగు వార్డులకు చెందిన సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారి మెడలో టిడిపి కండువాలు వేసి పార్టీలోనికి సునీల్ కుమార్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ప్రధానంగా మద్య నిషేధం అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి మహిళల ఓట్లు పొంది అధికారంలోకి వచ్చారని అయితే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం మద్యపాన నిషేధం చేయకపోగా ప్రభుత్వం ద్వారా మద్యం దుకాణాలు నడిపి వేలకోట్ల రూపాయలు అవినీతికి ఆయన అనుచరులు పాల్పడ్డారని విమర్శించారు.

### ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - ఓటరు నమోదుకు చివరి తేదీ ఏప్రిల్ 15
### - జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎథికల్ ఓటింగ్ వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్లో భాగంగా విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపడుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచడం, ఓటర్లందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో చైతన్యం నింపడమే లక్ష్యంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పర్యవేక్షణలో స్వీప్ బృందాలు ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నాయి. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, గ్రామీణ ప్రాంతాలలో స్వీప్ నిర్వహణ కు పిడి డిఆర్డిఏ తులసి, చిత్తూరు నగరపాలక కమిషనర్ జె. అరుణ, పట్టణ ప్రాంతాల పరిధిలో మెప్మా పిడి రాధమ్మ, నోడల్ అధికారులుగా వివిధ శాఖల అధికారులు మెంబర్లుగా జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రతి నియోజకవర్గంలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్స్, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవెల్ క్లబ్స్ ను ఏర్పాటుచేసి, యూత్ ఓటర్లు, సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను భాగస్వామ్యం చేస్తూ ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు.



పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

# వచ్చేది మా ప్రభుత్వమే

### చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి జే యం మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లో వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చందాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి కలుషిత మద్యంతో రాష్ట్రం లోని అనేక మంది మహిళల పసుపు కుంకాలను తుడిచేసారని, మరెంతో మంది కిడ్నీ బాధితులుగా మారారని తెలిపారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటన విజయవంతం అయిందని, ప్రజలు అశేష సంఖ్యలో పాల్గొని ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.టీడీపీ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తదిరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు



# ఘనంగా చిత్తూరు నాగయ్య జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తొలితరం తెలుగు సినీ కథానాయకుడు ధర్మ నిరుతుడు మంచి మనిషిగా పేరొందిన నటుడు చిత్తూరు నాగయ్య 120 జయంతి వేడుకలను బుధవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు ఘనంగా నిర్వహించి చిత్తూరు నాగయ్య చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తొలితరం తెలుగు సినీ హీరోగా కథానాయకుడుగా అనేక పాత్రలు పోషించి తన ఊరి పేరును ఇంటిపేరుగా మార్చుకొని చిత్తూరు నాగయ్య గా జిల్లాకు ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని గుర్తు చేశారు. అనేక సంవత్సరాలు ఆయన తిరుపతిలో నివాసం ఉన్నారని, ఇప్పటికీ వారి బంధువులు తిరుపతిలో నివాసం ఉన్నారన్నారు. తెలుగు సినీ రంగానికి ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఆయన విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే శిల్పి వీరాచారి చిత్తూరు నాగయ్య విగ్రహాన్ని 20 ఏళ్ల ముందే చెక్కి ఉన్నారని, ఆ విగ్రహం ప్రతిష్టకు నోచుకోలేదని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని తిరుపతి నగరంలో విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కళాకారులు కెఎన్ రాజా, చంద్రబాబు నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి,కొండే చెంగారెడ్డి విద్వాన్ పద్మనాభం విరా చారి జయసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి ఘన సన్మానం



వెదురుకుప్పంలో ఎంపీ మిథున్ రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని వైసిపి మండలం నాయకులు ఘనంగా సన్మానించారు గురువారం వెదురుకుప్పంకు విచ్చేసిన మిథున్ రెడ్డిని వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున సన్మానించారు. ఇదే రీతిలో చిత్తూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి రెడ్డప్ప, గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మిని నాయకులు సన్మానించారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డి వైసీపీ నాయకులతో చర్చించి వైసిపి ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సేలంపాలెం సుకుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్‌రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, వైసీపీ మండలాధ్యక్షుడు పద్మనాభరెడ్డి, నాయకులు పాల్గొన్నారు



### కార్వేటినగరంలో....

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి దంపతులు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి, పార్లమెంట్ ప్యానెల్ స్పీకర్ రాజంపేట ఎంపీ మిథున రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ గెలుపుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, మునుస్వామి రాజు, మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదోతరగతి పరీక్షలు



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలో ఏడు కేంద్రాల్లో ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థిని, విద్యార్థులు కేరింతల కొడుతూ తమ స్నేహితులకు మళ్లీ కలుద్దాం అంటూ వీడ్కోలు పలికారు.



# పోలీసుల తనిఖీల్లో రూ.1.67 లక్షల నగదు పట్టివేత

**సోమల, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులో భాగంగా వాహనాల తనిఖీలో రూ. 1.67 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ వెంకట నరసింహులు వెల్లడించారు. గురువారం కందూరు క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బెంగళూరుకు చెందిన సురేష్ బైకుపై రూ.77 వేలు తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. ఎటువంటి రసీదులు లేకపోవడంతో పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రామసముద్రం మండలానికి చెందిన మంజునాథ్ వద్ద రూ.90 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నగేష్,సుబ్రహ్మణ్యం, ఫయాజ్ ,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.





ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఏపిఎం

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపిఎం కవిత కోరారు. గురువారం వెదురుకుప్పం వెలుగు కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏపిఎం మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి భారతీయుడు హక్కుగా భావించాలని కోరారు. ప్రతి ఈవో లీడర్లు ఓటు హక్కు పై ర్యాలీలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై వివో లీడర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీసీలు, గ్రామ సమైక్య బీసీ సభ్యులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి బీరువా విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి స్వామి అమ్మవార్ల వస్త్రాలను ఉంచడానికి శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులు హరీష్ ఎంటర్ప్రైజెస్ అధినేత మందల చంద్రమౌళి కుమారుడు మందల హరీష్ పేరు పైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి బీరువా విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్ల వస్త్రాలను ఉంచడానికి హరీష్ ఎంటర్ప్రైజెస్ అధినేత మందల చంద్రమౌళి దేవస్థానానికి విరాళంగా అందచేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులు అందరికి కూడా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వాన సభ్యులు కంఠ ఉదయ్ కుమార్, పట్టణ ప్రముఖులు రవి, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


దేవస్థానంకు బీరువా విరాళాలు అందిస్తున్న దాతలు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడులో ప్రతి ఓటర్ కు ఓటు హక్కు, ఓటు వినియోగం పై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వాకాడు మండల కాంప్లెక్స్ వద్ద నుంచి అశోక్ స్థూపం సెంటర్ వరకు వివిధ శాఖల అధికారులు, విఆర్‌ఓలు, వివిధ పాఠశాలల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యూకేషన్ ఎలక్ట్రోలర్ పాటిస్పికేషన్ నోడల్ ఆఫీసర్ కాంచన, ఎంపీడీఓ తోట గోపీనాథ్, తహసీల్దార్ నరసింహరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సెల్వరాజ్ యంఈఓ నసీమ్‌ఆలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు పి ప్రవీణ్ కుమార్, గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

### 6 దుంగలు, లగేజీ వాహనం, మోటారు సైకిల్ స్వాధీనం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి మంగళం పరిధిలోని తిమ్మినాయుడు పాలెం సమీపంలో 6ఎర్రచందనం దుంగలు, లోడ్ చేస్తున్న దోస్త్ లగేజీ వాహనం, మోటారు సైకిల్ లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలోని ఆర్ఐ (రిజర్వు) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ బుధవారం మంగళం, భూపాల్ కాలనీల మీదుగా తిమ్మినాయుడు పాలెం అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. గురువారం ఉదయం బయోట్రిమ్ వద్ద లగేజీ వాహనంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు.వాహనాన్ని



చుట్టుముట్టగా,ఆ వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు.అతన్ని చిత్తూరు రూరల్ తుమ్మందపాలెం కు చెందిన పవన్ (23)గా గుర్తించారు.అతను ఇచ్చిన సమాచారం మేరకు ఈ దుంగలను తమిళనాడు లోని తిరుత్తని మీదుగా కర్నాటక లోని హొస్కోట కు తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. దుంగలు,వాహనాలు స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపయోగంగా ప్రజా మరుగుదొడ్లు!



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం లో బస్టాండ్ కూడలి మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ నందు ప్రయాణికులు మూత్రశాలకు వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గ్రామ పంచాయతీ వారు మేదరదొడ్డికి వెళ్ళే దారిలో స్వేచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వీటిని ఉపయోగంలోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారు.ఇకనైనా అధికారులు స్పందించి ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు అంటున్నారు.

## ఘనంగా ఇంజనీరింగ్ కాలేజీ సీఈఓ జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సీఈఓ ఎన్. సాగర్ రాజ్ జన్మదిన వేడుకలును ఆ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిఎన్ విద్య సంస్థలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తనపై చూపిస్తున్న ప్రేమ మరియు ఆప్యాయత ఎంతో విలువైనదని తెలిపారు .తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బిసిఎన్ విద్య సంస్థలలో చదువుకోని ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోను, ప్రభుత్వరంగా సంస్థలలోను పనిచేయుచున్నారని, దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు.అనంతరం సాగర్ రాజ్ తన జన్మదినాన్ని పునస్కరించుకొని కేక్‌ను కట్ చేయడం జరిగింది. అనంతరం బిసిఎన్ విద్యాసంస్థలో పనిచేయుచున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు. అనంతరం శెట్టిపల్లి లోని విక్టరీ బోర్డింగ్ స్కూల్ విద్యార్థిని





విద్యార్థులకు భోజనం వితరణ చేయడం జరిగింది. అదేవిదంగా గుడుపల్లె ప్రభుత్వ లైబ్రరీకి 30 వేల విలువగల ఫర్నిచర్‌ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ బి.సి నాగరాజ్, వైస్ చైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్, లయన్స్ క్లబ్ జోన్ ఛైర్పర్సన్ మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్.భాస్కరన్, ఆర్‌డి డైరెక్టర్ డా జీ.ఎన్. కోదండరామయ్య, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్యేంద్రశేఖర్, సెక్రటరీ సెల్వం, సభ్యులు చరణ్, కృష్ణమూర్తి, లైబ్రేరియన్ సుగుణమ్మ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమ పాలన

### ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు

**సోమల, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని సోమల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు,మాజీ ఎంపీపీ ఝాన్సీలక్ష్మీ అన్నారు.గురువారం మండలంలోని నెల్లిమందలో పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా సర్పంచ్ చంద్రకళ,వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా,సచివాలయ కన్వీనర్లు బాలాజీ,ఖాదర్ వల్లీలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందాయన్నారు.అవినీతి రహిత సంక్షేమ పాలన అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. గత టీడీపీ పాలనలో ఏవైన ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.కాని జగనన్న ప్రవేశ పెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పథకాలు నేరుగా లబ్దిదారులకే అందుతున్నాయని తెలిపారు.గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన జగనన్నను మరోసారి నిండు మనస్సుతో ఓటు వేసి ఆశీర్వదించాలని



కోరారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.సోమలలో మాజీ ఎంపీటీసీ రమణయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు నేతలు రమణ,పీఎల్ఆర్ రాజారెడ్డి,నంజంపేటలో మాజీ సర్పంచ్ ఖయ్యూం బాష,మాజీ ఎంపీటీసీ హరినాథ్,పెద్ద ఉప్పరపల్లెలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం,మైనారిటీ మండల అధ్యక్షుడు మస్తాన్ వలీ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీటీసీ జిలాని,మాజీ సర్పంచ్ బషీర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో నేతలు నడిగడ్డ వెంకటరమణ, కేశవ, సుబ్బు యాదవ్, కుమార్ రాజ, ఆటో ప్రసాద్, కాలనీ శ్రీరాములు, గౌస్ పీర్ బాష, ఐలా సురేంద్ర, అడుసుపల్లి సురేంద్ర, వసంతమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు యంవీ రమణ, అబ్రార్, మహబుబ్ బాషా, మను రాయల్, రాంరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పదవ డివిజన్ ప్రజలు

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**- టీడీపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పోరాడతామని టీడీపీ జన సేన బిజెపి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. గురువారం ఉదయం నగరం లోని స్థానిక 10 వ డివిజన్ నందు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో టీడీపీ నాయకులు శేషాద్రి నాయుడు అధ్వర్యంలో వంద కుటుంబాలకు పైగా వైసిపిని వీడి టీడీపీలో చేరారు. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను స్థానిక 10వార్డు ప్రజలు అయకు పూలమాలలతో ఘన స్వాగతం పలికి,శాలువాలతో సన్మానించారు. అనంతరం స్థానిక సమస్యలు గూర్చి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే సమస్యలు తీరుస్తానని హామీఇచ్చారు.అనంతరం ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమార్,రజినీ,చిట్టి బాబు,కార్తిక్,అరవింద్,సురేష్,ఉమ,మధన్ కుమార్,కృష్ణ మూర్తి,రాధ కృష్ణ, సాయి,కరుముల తదితరులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా 70 మంది వలంటీర్లు రాజీనామా



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వి.కోట మేజర్ గ్రామ పంచాయితీ భారత్ నగర్,అంబేద్కర్ నగర్, గోనుమాకులపల్లి సచివాలయానికి చెందిన సుమారుగా 70 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారు. భారత్ నగర్,అంబేద్కర్ నగర్, గోనుమాకులపల్లి, సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 70 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా గురువారం తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి రాజీనామా పత్రాలను ఎంపీడీవో గోవర్ధన కు అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## వాకాడు స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో 31కేసులు నమోదు



**వాకాడు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల సందర్భంగా బాపట్ల జిల్లా నుంచి తిరుపతి జిల్లా వాకాడు సెబ్ అధికారిగా 2024 జనవరి 22 న బాధ్యతలు స్వీకరించడం జరిగిందని వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్ అధికారి జయరామ్ తెలిపారు. వాకాడులోని ఎస్ఈబి కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ తాను ఇక్కడ కు వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 31కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ మద్యం, గంజాయి,తదితర నేరాలకు సంబంధించి కోట,వాకాడు చిట్టమూరు మండలల్లోని ఎవరైనా అక్రమంగా మద్యం బెల్టు షాప్ లు, గంజాయి విక్రయాలపై తమ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా వుంచుతామన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** వైసిపి తరఫున కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ తో పాటు చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని... కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ సంక్షేమ పాలనకు మద్దతు పలకాలని మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో వైసీపీ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వైసిపి హాయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.



# టీడీపీ-బీజేపీ పొత్తుపై దుష్ప్రచారాలు ఆపండి

**- తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్**



**కోట, మేజర్‌న్యూస్:** వచ్చే సాధారణ ఎన్నికల్లో టిడిపి తో బిజెపి పొత్తు పెట్టుకోవడం వల్ల ముస్లిం మైనారిటీలకు ఎలాంటి ఇబ్బంది జరగదని ఆ పొత్తు పై దుష్ప్రచారాలు ఆపాలని తిరుపతి జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయ ఆవరణలో జలీల్ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు అంటూ ఉండరని రాజకీయాలలో ఏదైనా జరగచ్చన్నారు. టిడిపి బిజెపి పొత్తు కొత్తేమీ కాదన్నారు. ఈ పొత్తులో భాగంగానే గతంలో ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా ..ఆర్థికంగా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ మేలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే పథకాలన్నీ రద్దుచేసి ముస్లింల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. టిడిపి ప్రభుత్వం ముస్లిం మత విశ్వాసాలను గౌరవిస్తూ, మసీదులు, శ్మశాన వాటికల నిర్మాణాలు, మరమ్మతులు ఇమాములకు జీతాలు వంటివి టిడిపి హయాంలోనే జరిగాయి అన్నారు. టిడిపి హయాంలోనే ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు దులహన్ పథకం, ముస్లింల విదేశీ విద్య పథకం, రంజాన్ తోఫా, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై లోన్లు వంటివి అమలు జరిగాయి అన్నారు. ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గపు పాలనను అంతమొందించడానికి టిడిపి బిజెపి పొత్తు అనివార్యమైంది అన్నారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాలను ఆశించి మాత్రమే బిజెపితో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. గతంలో టిడిపి బిజెపి పొత్తు వల్ల ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట వేశారని, ఆ సమయంలో ముస్లిములపై ఎలాంటి దాడులు జరగలేదన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్రం 50 సంవత్సరాల వెనక్కి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కోట బిట్- 3 ఎంపీటీసీ షేక్ షంషుద్దీన్, టిడిపి నాయకులు షేక్ నాయబ్ రసూల్, నౌషద్, మస్తాన్ సాహెబ్, టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయండి

**మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,**
**మాజీ ఏఎంసీ చైర్మన్ శీరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి**

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో 30వ తారీఖు మధ్యాహ్నం రెండు గంటలకి బస్టాండ్ సెంటర్లో నిర్వహిస్తున్న ప్రజా గళం బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం



పార్టీ ఇన్చార్జ్ నిలవల సుబ్రహ్మణ్యం మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డిలు కోరారు. నాయుడుపేట పట్టణంలోని తెలియజేసిన పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజా గళం బహిరంగ సభ విజయవంతం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసి చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీరామ్ ప్రసాద్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మురళి రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పార్టీ నాయకులు గంగాబత్తిన రామకృష్ణ, మాజీ ఏఎంసి డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చంద్రా రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేందర్‌రెడ్డి, ఊగ్గు మూడు భాస్కర్ రెడ్డి, షేక్ కరీముల్లా, సుధాకర్ రెడ్డి, గాలి రాజేష్ నాయుడు, ఐటిడిపి జడపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ , పరుశురాం, చెన్నారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన వసతులు కల్పించాలి

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మే మాసంలో జరగబోవు పార్లమెంటు, శాసనసభ ఎన్నికల సమయంలో ఓటర్లకు అవసరమైన అన్ని వస్తువులు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ బి వి ఆర్ సి హెచ్ ప్రసాద్ తెలియజేశారు. గురువారం ఎన్నికల ఏర్పాట్లు, నిబంధనలపై మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికలవేళ తీవ్ర వేసవి కావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, విద్యుత్, ప్రాథమిక వైద్య శిబిరం తోపాటు ఓటర్లకు అవసరమైన షామియా నాలుగు కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినట్లయితే ఎలాంటి పర్యావసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో అవగాహన కల్పించాలి. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారాలకు వాడే వాహనాలకు, సమావేశాలకు ముందస్తుగా సువిధ యాప్‌లో దరఖాస్తు చేసి



అనుమతి పొందాలనివెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజు, బి ఎల్ఓ, సెక్టార్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు హాజరయ్యారు.

## గ్రామాల్లో పోలీసు కవాతు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని పెనుమూరు మండలంలోని



పెనుమూరులో పోలీసుల కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పలు గ్రామాలలో పోలీసుల కవాతు గురువారం పోలీస్ శాఖ నిర్వహించారు. సందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎన్నికల నియమావళి పట్ల పౌరులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందస్తుగా పోలీసులు అనుమతి పొందాలన్నారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పు అన్నారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది కనుక రోడ్ షో, ర్యాలీ, మైకులు తప్పనిసరి అనుమతి పొందాలన్నారు. ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ గ్రామాల్లో ఓటర్లను రెచ్చగొట్టే విధంగా ప్రచారాలు చేయకూడదని హెచ్చరించారు. పట్ల చట్టం పట్ల ప్రతిపూర్ గౌరవించాలని ఉల్లంఘిస్తే కఠినంగా పోలీస్ శాఖ వ్యవహరిస్తుందని హెచ్చరించారు. పోలీస్ ప్రతిష్ట భద్రతతో ఎన్నిక నియమాలలో ఎలా నడుచుకోవాలో ప్రజలకు ప్రత్యక్షంగా తెలియజేయాలనేదే ఈ కవాతు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు పోలీస్ శాఖ సిబ్బంది భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించండి

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై అందే ప్రతి అంశంపై చర్యలు చేపట్టడం జరుగుతున్నదని రాజకీయ పార్టీలు ప్రచారానికి నిర్దేశించిన అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలియజేశారు.గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంసిసి స్టాండింగ్ కమిటీ సమావేశం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ మట్లాడుతూ జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వచ్చే ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు ఆయా రాజకీయ పార్టీలు ప్రచార సందర్భంలో ముందస్తు అనుమతి తప్పనిసరి అని, అయితే ఇందుకు 48 గంటలు ముందుగా సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు, 85 సంవత్సరాలు పైబడ్డ వారికి హెూం ఓటింగ్ విధానంపై కసరత్తు చేయడం జరుగుతున్నదని, హెూమ్ ఓటింగ్ విధానం అమలు విధానంను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.అదే విధంగా రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో అనుమతులను ఎంసీఎంసీ ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోని టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లేలు వాయిస్ మెసేజ్ లు ప్రచారానికి అనుమతి తప్పనిసరి అన్నారు. డీజే ప్రచార వాహనాల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దంతో ప్రచారాలు నిర్వహించుకోవాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారానికి సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవాలనే నిబంధనను పునః సమీక్షిం చాలని, ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా ఈ అంశాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. మీటింగ్ లు, ర్యాలీల నిర్వహణ కు తప్పనిసరిగా అనుమతి తీసుకుంటు న్నామని, కరపత్రాల పంపిణీకి సంబంధించి కూడా ముందస్తుగానే అనుమతి తీసుకొని పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ట్రేడ్ యూనియన్ వద్ద జెండాలను తొలగిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా ఈ అంశంను పరిశీలిస్తామని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల పరిధిలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని కోరగా కమాండ్ కంట్రోల్ రూమ్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి డిఆర్ఓ కు సూచించారు.రాజీనామా చేసిన వాలంటీర్లు వారికి కేటాయించిన మొబైల్స్, సిమ్ కార్డు వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని తెలుపగా జిల్లా ఎన్నికల అధికారి స్పందిస్తూ రాజీనామా పత్రాన్ని ఆమోదించిన తర్వాతనే వాలంటీర్ల తొలగించినట్లు అవుతుందని, మొబైల్, సిమ్ కార్డులను తీసుకొనే విధంగా ఆదేశాలు ఇస్తామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గ ఆర్ ఓ పి .శ్రీనివాసులు, డిఆర్ఓ బి పుల్లయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులైన బిజెపి అట్లూరి శ్రీనివాస్, సిపిఐ -ఎం గంగరాజు, కాంగ్రెస్ పార్టీ- భాస్కర్, టిడిపి సురేంద్ర కుమార్, వైఎస్ఆర్ సి పి - ఉదయ్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నోడల్ అధికారులు

# విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలి

**- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నిర్దేశిత గడువులోపు వారి ప్రణాలికలు తయారీతో నోడల్ అధికారులు విధులు నిర్వర్తించాలి**

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ**

తిరుపతి, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు వారి విధులను ఎన్నికల కమిషన్ సూచించిన నిర్దేశిత గడువు లోపు వారి కార్యా చరణ ప్రణాళికలు తయారుచేసుకొని తదనుగుణంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ నోడల్ అధికారులతో వారి కార్యాచరణపై, చేపట్టిన ఎన్నికల విధులపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల 2024 నేపథ్యంలో ప్రతి నోడల్ అధికారి వారికి సంబంధించిన విధులకు సంబంధించిన అంశాలపై టైంలైన్ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నిర్దేశిత గడువులోపు విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు. సిఈఓ కార్యాలయానికి పంపాల్సిన రోజువారి, వారాంతపు నివేదికల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్ నోడల్ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి ఇంతవరకు ఇచ్చిన వాటిపై నివేదిక, మెటీరియల్, ట్రాన్స్ పోర్ట్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్, లా అండ్ ఆర్డర్, ఈవిఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్, బ్యాలెట్ పేపర్స్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలెక్టోరల్ రోల్స్, ఓటరు హెల్ప్ లైన్, అబ్జర్వర్స్, మీడియా, సక్షం నోడల్ అధికారి తదితర విభాగాలలో నోడల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించబడిన అధికారులందరూ ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతగా అప్రమత్తంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల హ్యాండ్ బుక్ మేరకు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. త్వరలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రావడం జరుగుతుందని వారు సదరు రోజు వారీ నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎలక్టరల్ రోల్ సరఫరా, బ్యాలెట్ ప్రింటింగ్, వెహికల్స్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, స్ట్రాంగ్ రూం ల సన్నద్ధతగా పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు ఏర్పాట్లు ఉండాలని, అబ్జర్వర్స్ ప్రోటోకాల్ అధికారి వారి విధులను నిర్వహించాల్సి ఉంటుంది అని అన్నారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నామని, పోలింగ్ కేంద్ర స్థాయి వరకు మరిన్ని ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు రూపకల్పన చేసి చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎప్పటికప్పుడు అమలు, వాటి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులను అందరూ నోడల్ అధికారులు అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు తనిఖీ

**కోట, మేజర్‌న్యూస్:**కోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 204,205 పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో తగు వసతులను పరిశీలించారు. దివ్యాంగులకు వృద్ధుల అవసరాలకు తగ్గట్లు ర్యాంపును పరిశీలించారు. విద్యుత్తు, తాగునీరు పక్కాగా ఏర్పాటు చేసుకోవాలనీ తెలిపారు.



# 2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 9న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 2న ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసమాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామ కోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరి మళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.



# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**- టీడీపీ కార్యకర్తలకు నరసింహా యాదవ్ పిలుపు**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున బిజెపి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ ను, అసెంబ్లీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు (జనసేన) ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహా యాదవ్ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. గురువారం స్థానిక కరకంబాడి రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నరసింహా యాదవ్ అధ్యక్షతన నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తమ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తీసుకున్న కూటమి నిర్ణయాలకు కట్టుబడి తిరుపతి అసెంబ్లీ సీటును అలాగే పార్లమెంటు సీటును భారీ మెజారిటీతో గెలిపించి ఆయనకు బహుమతిగా అందచేద్దామని కోరారు.అనంతరం టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి సైకిల్ గుర్తుపై ఓటేసిన వారందరూ ఇప్పుడు సైకిల్ గుర్తుపై కాకుండా గ్లాస్ గుర్తుపై ఓటు వేయడం కాస్త బాధనిపించినా, టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హై కమాండ్ ఏది నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కలిసి చంద్రబాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. దీనికోసం పొరపచ్చాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కలసికట్టుగా సైనికుల్లా పనిచేయాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ అరాచక వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి,ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. చంద్రబాబు మాటేశ్వరావు ధార్యంగా కూటమిత్రుల విజయానికి ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల యుద్ధరంగానికి కదం తగ్గాలని పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్ ప్రతిపాదించిన ప్రతిపాదనకు తామందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తమ తీర్మానాన్ని అధినేతకు తెలపాలని సూచించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర నాయకులు,క్లస్టర్ ఇన్చార్జిలు ఇనుకొండ సుబ్రహ్మణ్యం,సూరా సుధాకర్ రెడ్డి,శ్రీధర్ వర్మ ఆర్ సి మునికృష్ణ, పులిగోరు మురళీకృష్ణారెడ్డి,మబ్బు దేవ నారాయణ రెడ్డి,నాగిడి విజయలక్ష్మి, ఎం.కృష్ణ యాదవ్ పుష్పావతి,దంపూరి భాస్కర్ యాదవ్,కోడూరు బాలసుబ్రమణ్యం,వూకా విజయ్ కుమార్ బిజి.కృష్ణ యాదవ్,జేబి.శ్రీనివాస్ మునిశేఖర్ రాయల్, తిరుపతి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ,నగర కార్యదర్శి మహేష్ యాదవ్ మరియు తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు,నగర కమిటీ సభ్యులు అలాగే 50 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు,యూనిట్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఉమ్మడి అనంత జిల్లాలో ప్రజాగళం బహిరంగ సభ దృశ్యాలు



## మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించండి



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు చెల్లింపులు ఆలస్యం కావడంతో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కమిషనర్ జనార్దన్ రెడ్డి నికలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు కార్మికుల వేతనాలు తదితర సమస్యలపై కమిషనర్ తో చర్చలు జరిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి కార్మికుల వేతనాలను ఏప్రిల్ నెల మొదటి వారంలో చెల్లిస్తామని సాంకేతిక కారణాలతో జీతాలు చెల్లింపులు ఆలస్యమయ్యాయని తెలిపారు. కార్మికులకు యూనిఫామ్, పాదరక్షలు, సబ్బులు, నూనె, కార్మికులకు నివేశ స్థలాలు కూడా ఇస్తామని తెలిపారు. సమ్మె కాలపు ఒప్పందాలను కూడా అమలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మధు, కర్ర లచ్చమ్మ, రమణమ్మ, నెలవల మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఖాదర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని గరిడీ వీధిలో నివాసం ఉంటున్న షేక్ ఖాదర్‌కు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ షేక్ ఖాదర్ గురువారం కన్నుమూచారు. ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రహంతుల్లా ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య గరిడి వీధికి చేరుకొని ఖాదర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఖాదర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, వైసిపి నాయకులు షేక్ జిలాని, షేక్ రఫీ, భావన్ అనుదీప్ తదితరులు ఉన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగాయి. హొరాహొరీగా జరిగిన ఎన్నికల్లో పసుపులేటి భాస్కర్ రావు అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి వసంత్ కుమార్, ట్రేజరర్‌గా వహీదా, లైబ్రరియన్‌గా వెంకటకిష్టయ్యలు విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా మస్తానయ్య జాయింట్ సెక్రటరీగా నాగుర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా ప్రతాప్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని ఎన్నికల అధికారి సర్దార్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు వనం ప్రసాద్, తీగల చంద్రశేఖర్, నవకోటి, మధుకర్, వెంకటేశ్వర్లు, సుమన్, శ్రీనివాసులు, సునీల్, తదితరులు పూలమాలలు వేసి అభినందించారు.

## మాజీ మంత్రికి సన్మానం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురు వారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డిని ప్రస్తుత కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్‌లు ఇద్దరు మర్యాదపూర్వకంగా కలిసి గురువారం సన్మానించారు. పట్టణంలో నిన్న జరిగిన ప్రజాగళం కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన కౌన్సిలర్ బీ.ఆర్. సి. కుమార్ మాజీ కౌన్సిలర్, జిల్లా ఈడీగ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్ లు పట్టణ టిడిపి నాయకులతో కలిసి సన్మానించారు. తెలుగుదేశం పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని అమర్నాథ్ రెడ్డి నాయకత్వంలో ఈ ఎన్నికలలో భారీ మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఖాజా, మదన్, జగదీష్, శ్రీధర్, జగదీష్ నాయుడు, చిన్నీ, వీరప్ప, సుబ్బు, రామచంద్ర, సురేంద్ర, నందా, తదితరులున్నారు.

## ఏపీఆర్ సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఏపీ ఆర్ సెట్ 2023–24 దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాద రాజు తెలిపారు. రూ. 2 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 3వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. అలాగే 5 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 6వ వరకు దరఖాస్తుకు గడువు ఉందన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకూ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి సూచన మేరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** 18 సం. లు నిండిన ప్రతి యువత ఓటరుగా తప్పక నమోదు చేసుకొని, ప్రతి ఓటరు లోక్ సభ, శాసన సభ ఎన్నికలు 2024 నందు పోలింగ్ రోజున మే 13 న తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ అన్నారు. గురువారం సాయంత్రం చంద్రగిరి శాసనసభ నియోజక వర్గంలోని చంద్రగిరి పట్టణంలోని ప్రత్యంగిరా అమ్మవారి ఆలయం నుండి చంద్రగిరి కోట వరకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ నందు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత చంద్రగిరి ఈఆర్ఓ నిషాంత్ రెడ్డి నియోజక వర్గ తాసిల్దార్లు, ఎంపిడిఓ లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బిఎల్వో లు, పంచాయితీ సెక్రటరీలు తదితర అధికారులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నందు పాల్గొని ఎన్నికల పర్వం... దేశ గర్వం అని, ఐ ఓట్ ఫర్ ష్యూర్, ఓటు హక్కును వినియోగించుకుందాం... ప్రజా స్వామ్యాన్ని గెలిపిద్దాం అని పలు నినాదాలు చేస్తూ, అందరితో పలికిస్తూ ఉత్తేజపరిచారు. 18 సం. లు నిండిన ప్రతి యువత ఓటరుగా తప్పక నమోదు చేసుకావాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ మే 13 న జరిగే ఎన్నికల పోలింగ్ తేదీన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఆర్ఓ లు, బిఎల్వో, సెక్టరల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అలాగే సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని ఓటర్లను వారి ఓటు హక్కును వినియోగించుకునేల చైతన్య పరచాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ 612 ఏర్పాటు చేసి క్యాంపస్ అంబాసడర్ లను ఏర్పాటు చేసి యువతను మోటివేట్ చేసి అర్హత కల వారిని ఓటరుగా నమోదు చేయించి వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల పండుగలో మే13 న ప్రతి ఒక ఓటరు పాల్గొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. తిరుపతి కొత్త జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు 2024 అని ఇందులో ఓటర్ టర్న్ ఔట్ పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ ఎన్నికల్లో 75 శాతం పైన పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని నిష్పాక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చంద్రగిరి కోటలో ఏర్పాటు చేసిన ఫోటో బూత్ ను కలెక్టర్ ప్రారంభించి ఫోటో దిగారు. అలాగే చంద్రగిరి కోటను సందర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తాసిల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్వోలు, రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.






# బీజేపీ తో వైసీపీ అనైతిక పొత్తు: టీడీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ రహీం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించి బిజెపితో పొత్తు పెట్టుకుని ఎన్డీఏ కూటమిలో చేరడం జరిగిందని అయితే వైసీపీ మాత్రం వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి కుటుంబం స్వలాభం కోసం గడచిన ఐదు సంవత్సరాలుగా బిజెపితో అనైతిక పొత్తులో ఉన్నారని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు రహీం పేర్కొన్నారు .



తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ వైసీపీ నాయకులు తాము బిజెపితో పొత్తు పెట్టుకున్న విషయాన్ని తప్పు పడుతూముస్లిం వర్గాల ప్రజలను మభ్యపెడుతూ వ్యాఖ్యానిస్తున్నారని తెలిపారు. అయితే తెలుగుదేశం పార్టీ కేవలం రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మద్దతు కావాలి అన్న ఉద్దేశంతో ఎన్డీఏ కూటమిలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. వైసిపి లాగా ఎటువంటి సుప్రయోజనాలు తెలుగుదేశం పార్టీకి లేవని తెలిపారు. ముస్లిం మైనారిటీ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం నాయకులు జహంగీర్, ఆలీ హుస్సేన్, నాజర్ ఔరంగ్ బాషా మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజవర్గంలో గత 30 ఏళ్లలో పూర్తిచేయిని అభివృద్ధి మూడు సంవత్సరంలో పూర్తిచేసి పూర్తి చేయడమే కాకుండా ప్రతి అభివృద్ధి సంబంధించి ఫోటోలతో సహ బుక్ లైట్‌ను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ ఆవిష్కరించారు. నియోజకవర్గంలో రాజకీయ చరిత్రలోనే ఇది మొదటిసారిగా గతంలో పాలకులు సవాలు విసురుతున్నాం గత 30 ఏళ్లలో మీరు చేసిన అభివృద్ధిని చేసుంటే మీరు తెలియపరచాలని తెలియజేస్తున్నాం. మూడు సంవత్సరంలోనే మేము 100 రెట్లు అభివృద్ధి చేసి చూపించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేయమని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్



కాళహస్తి అభివృద్ధి బుక్లెట్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు

ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దేల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, గయాజ్, ఆర్కాడు ముత్తు, మధు, అమర్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం లోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు అధికంగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులతో చిల్లకూరు మండల అభివృద్ధి అధికారి సమావేశం నిర్వహించారు. వేసవికాలం రావడంతో తాగునీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించి తాగునీటి సమస్యను తీర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు ఏ.ఈ, ఈ.ఓ.పి.ఆర్.డి తదితరులు పాల్గొన్నారు.





## మార్నే బాల నరసింహులు" కి డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సికింద్రాబాద్ నందుగల లయన్స్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హోప్ తీయోలాటికల్ యూనివర్సిటీ వారు మార్నే బాల నరసింహులు కి డాక్టరేట్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో ప్రతిక్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన అధికారులను, రాజకీయ నాయకులను, పోలీస్ డిపార్ట్మెంట్ వారిని ప్రశ్నిస్తూ ప్రజల తరఫున నిలబడి ప్రజల కోసం పనిచేస్తున్న "మార్నే బాల నరసింహులు" సేవలను గుర్తించి హోప్ తీయోలాటికల్ యూనివర్సిటీ వారు మార్నే బాల నరసింహులు కి డాక్టర్ ఆఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ఇవ్వడం జరిగింది. మార్నే బాల నరసింహులు మాట్లాడుతూ తాను ప్రజలకు చేసిన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ప్రదానం చేసిన హోప్ తీయోలాటికల్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టరేట్ రావడంతో తనకి ఇంకా బాధ్యత పెరిగిందని ఇప్పటినుంచి ఇంకా ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు మేలు జరిగే విధంగా తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో హోప్ తియోలాటికల్ యూనివర్సిటీ వారు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## పొయ్య గ్రామం వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ చేరికలు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య గ్రామానికి చెందిన సుమారు 100 మంది వైఎస్సార్సీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి శ్రీకాళహస్తి ఉమ్మడి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు



## తూపిలిపాలెం తీరంలో గల్లంతై ఒడ్డుకు చేరిన యువకుడు

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు మండలం తూపిలిపాలెం వద్ద సముద్ర తీరం లో గురువారం బుచ్చి నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన మాలిక్.చిప్పున్ (24)సముద్రం లో అలలకు కొట్టుకుపోయి ప్రాణ ప్రాయ ఒడ్డుకు చేరారు.స్నేహితులతో కలసి సముద్ర స్థానానికి వచ్చి అలల తాకిడికి మునిగి పోయి, మాలిక్ కొద్ది సేపటికి ఒడ్డు కు కొట్టుకురావడంతోవాకాడు ఆసుపత్రి లో వైద్యం అందించిన తరువాత గూడూరు ఆసుపత్రి కి తరలించారు. ప్రస్తుతం కోలు కున్నట్లు తెలిసింది. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎ ఎస్ ఐ శ్రీనివాసులు రెడ్డిమాలిక్ వివరాలు సేకరించి వారి బంధువులకు సమాచారం అందించారు.



# భూమన చొరవతో బలిజ భవన్ పరిరక్షణ : డిప్యూటీ మేయర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతోనే తిరుపతిలోని బలిజ భవన్ కబ్జాకు గురిగాకుండా పరిరక్షించుకున్నామని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసిపి నాయకులతో కలిసి మాట్లాడారు. తన స్వార్థం రాజకీయ గుర్తింపు కోసం కాపు నేత సరిత నాగరాజు బలిజ భవన్ పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల మధ్య మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో నలుగురు బలిజ నేతలు ఎమ్మెల్యేలుగా పనిచేసిన బలిజల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బలిజ భవన్ శిధిలావస్థలో ఉంటే బలిజలందరూ సమిష్టిగా కృషి చేసి బలిజ భవన్ స్థలం కాంపౌండ్ నిర్మించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సైతం రూ5 లక్షలు ఇవ్వడంతో పాటు బలిజ భవన్ పరిశుభ్రం చేయింది పరంక్షించడం జరిగిందన్నారు. వాస్తవాలు గ్రహించకుండా ఎన్నికల నేపథ్యంలో గుర్తింపుతో ఏదో లబ్దిపొందాలని జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసలు గెలిపించాలని బలిజలకు పిలుపు నివ్వడం విడ్డూరమన్నారు. గత 40 ఏళ్లలో ఎవ్వరూ చేయని విధంగా కేవలం మూడేళ్లలో డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి సమిష్టి కృషితో తిరుపతి అభివృద్ధిని పరుగులెత్తించారన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసిన వారిని ఆదరించి ప్రజలు గెలిపిస్తారని, స్వలాభం కోసం పార్టీ పొత్తులు పెట్టుకునే వారి మాటలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. ఖాదీ బండార్ డైరెక్టర్ దుద్దేల బాబు మాట్లాడుతూ కావు నేత సరిత నాగరాజు ఐరన్ లెగ్ వంటి వారని, ఆయన మద్దతు పలికి మాజీ ఎమ్మెల్యేలు మోహన్, చదలవాడ, చిరంజీవిలకు రాజకీయ



భవిషత్ లేకుండా పావడమే ఇందుకు నిదర్శనమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ ఫలాలతో ప్రజాసంక్షేమ పాలన సాగిస్తున్న ఘతన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి దక్కింద న్నారు. వయస్సులో చిన్నవారైనా భూమన అభినయరెడ్డి తిరుపతి నగర భవిషత్ ను, ప్రజల సంక్షేమాన్ని గుర్తించి తిరుపతి నగరాన్ని అత్యంత సుందర నగరంగా తీర్చిద్దారని తెలిపారు. కొందరు రాజకీయ లబ్ది కోసం చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని అభివృద్ధికి మార్గదర్శకుడైన అభినయరెడ్డికి అండగా నిలిచి గెలిపించడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, అనీష్ రాయల్, కాపునాడు జిల్లా పసుపులేటి సురేష్, జే సి ఎస్ అధ్యక్షులు బాలశెట్టి కిషోర్, దూది శివ రాయల్ సూరి రాయల్ కొఠారి సుభాష్ పాల్గొన్నారు.

# నేడు నేను శివాలయంలో ప్రమాణం చేస్తా!

**పలమనేరు మేజర్‌న్యూస్:** నిన్నటి రోజు పలమనేరులో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డిపైన స్థానికంగా ఎమ్మెల్యే వెంకటేగౌడ పైన మాట్లాడిన మాటలకు వెంకటేగౌడ స్పందన స్థానిక వైసిపి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత మాజీలైన చంద్రబాబు, అమరనాథ్ రెడ్డి ఇంకా ఎప్పుడు పర్మినెంట్ మాజీలేఅన్నారు.పలమనేరులోని శివాలయంకు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని నేను ఆక్రమించానని చెప్పడంలో ఏమాత్రం వాస్తవం లేదని దీనిపై రేపు ఉదయం 10 గంటలకు శివాలయంలోనే నేను ప్రమాణం చేయడానికి సిద్ధం అలాగే నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఏదైనా పని చేయాలంటే నాకు 15 శాతం నేను కమిషన్ తీసుకుంటాను అని చంద్రబాబు చెప్పడం జరిగింది. అయ్యా చంద్రబాబు గారు నీకు ఈ తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి కొంచమైనా బుద్ధి జ్ఞానం ఉందా నేను 15 శాతం కమిషన్ తీసుకుంటానని చెప్తున్నావే నువ్వు పొగుడుతున్నావే అమర్నాథ్ రెడ్డే నా దగ్గర 10 శాతం కమిషన్ తీసుకున్నాడు. నేను ఈ ఐదేళ్లలో ఏ ఒక్కరి దగ్గర కూడా 15 శాతం కమిషన్ గాని ఒక



పర్సెంట్ కమిషన్ గాని తీసుకోలేదని ప్రమాణం చేస్తా నా దగ్గర కమిషన్ తీసుకోలేదని మీ అమర్నాథ్ రెడ్డిని ప్రమాణం చేసే ధైర్యం ఉంటే రేపు శివాలయానికి రమ్మను నేను వస్తా.వెంకటేగౌడ దుర్మార్గుడు అవినీతిపరుడు ఆయనకు మందు అమర్నాథరెడ్డి అంటావా కరోనా టైంలో ఎక్కడికి అయ్యా పోయింది. ఈ మందు నువ్వేమో హైదరాబాద్లో దాక్కున్నావ్ ఈ మాజీ నేమో బెంగళూరుకు పారిపోయాడు. ఈ సర్వరోగ నివారినికే ఏం వ్యాధి వచ్చిందో ఆయనకే అంత పట్టట్లేదు.పలమనేరు చరిత్రలోనే మునుపేనోడు లేని విధంగా లాంగ్ బజార్, పెద్ద మైదానాలు వదిలేసి ఇరుకు సందు అయినా జవిలి వీధిలో సమావేశం పెడతావా మాజీ ముఖ్యమంత్రి స్థాయి,ఒక మాజీ మంత్రి స్థాయిలో ఉండి ఒక ఇరుకు సందులో ప్రజా గళం పేరుతో మీటింగ్ పెట్టడం మీకు సిగ్గు లేదా మళ్లీ మా ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తావా నువ్వు పరదాలు తీసేసి బయటకు రా అంటావా ఏ కడప జిల్లాలో నిన్నటి రోజు చూసావా జన సముద్రాన్ని అదయ్య జగన్మోహన్ రెడ్డి అంటే నువ్వు ఎన్ని కథలు కహానీలు బురడీ మాటలు అబద్ధాలు చెప్పే చెప్పిన మరల ఏపీ రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం మళ్లీ పలమనేరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ప్రజాబలంతో నేను ఎగరేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండే సుధా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెగారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ,వైస్ చైర్మన్ గుల్జార్ రహీంఖాన్, రవి, కోదండ రామయ్య, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, నాగరాజ్, క్యూ డి ఎస్ రాజేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద,శ్యామ్,హరీష్,రమేష్ రెడ్డి, ముజ్జు, జగ్గా, హేమంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావేదిక లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజలను సమైక్య పరిచడానికి, వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రజా వేదికను ఏర్పాటు చేశామని ఆ వేదిక కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.యాదగిరి, కె.కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రుమాట్లాడారు. వామపక్ష పార్టీలలో పని చేస్తూ ప్రజా ఉద్యమాల్లో పని చేసిన తమతో పాటు కొంద మంది మిత్రులు ఆ పార్టీల్లో ఇమడలేక బయటకు వచ్చి ఏ పార్టీతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ప్రతిగా సంఘాలు నడుపుతున్నామని తెలిపారు. తామంతా ఐక్యతతో ప్రస్తుతం ప్రజా వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈమేరకు ప్రజా వేదిక కమిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. తమతో పాటు ప్రజా వేదికకమిటీ కార్య నిర్వహక అధ్యక్షుడుగా మారెళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.నారాయణబాబు, కె. మురుగారెడ్డి, కె.శ్రీనివాసులు, షేక్ ఎడ్డీ.రఫీ, వి. లీలావతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జె. సతీష్, కార్యదర్శులుగా ఎస్కే.జబ్బార్, డి. సుబ్రమణ్యం, టి. మునీంద్ర, కె.చలపతి, ఎం.అరుణ, కోశాధికారిగా సీహెచ్.విజయ్యలను నియమించినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ప్రజా వేదిక చేసే కార్యక్రమాలకు ప్రజలు.. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ అధినేతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

